## హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా రవికుమార్

పాన్‌గల్, అక్టోబర్ 8 : రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా పాన్‌గల్ మండలంలోని కేతెపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది రవికుమార్ నియమితులయ్యారు. ఈయన ఇటీవలే న్యాయవాది వృత్తిలో డాక్టరేట్ పట్టా పొందారు. హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన ఆయనను ఆదివారం ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు. హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది ఎంపిక కోసం సహకరించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


న్యాయవాది రవికుమార్

## క్రీడల్లో గెలుపోటములు సహజం

- జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి


వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి

వనపర్తి రూరల్ /కొత్తకోట,అక్టోబర్ 8 : క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓటమి గెలుపునకు నాంది అని జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. వనపర్తి మండలంలోని చిట్యాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ -17వాలీబాల్ పోటీలు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అన్నింటి నుంచి స్వీకరించే స్వభావం కల్గిండాలన్నారు. క్రీడలు మానసికోల్లాసంతో శరీర ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ టోర్నీలో 13 బాలుర జట్లు, 5 బాలికల జట్లు పాల్గొన్నాయి. జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో అండర్-17 వాలీబాల్ పోటీల్లో కొత్తకోట మండలానికి చెందిన బాలికలు ద్వితీయ బహుమతి, బాలురకు మొదటి బహుమతి సాధించారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణయ్య, ఎస్‌జీఎఫ్ ఇన్‌చార్జి రామ్మోహన్, చిట్యాల సర్పంచ్ భాను ప్రకాశ్, ఎంపిటీసీ రాజేశ్వరి, సుధాకర్. సాయిభాబా, పీఈటీలు , వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, ఆంజనేయులు, సురేశ్, శ్యామల, చంద్రకళ, మాలతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజపేటలో ఉచిత వైద్యశిబిరం

వనపర్తి, అక్టోబర్ 8 : మండలంలోని రాజపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జ్యోతి మాధవ్‌రెడ్డి తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉచిత వెద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మోకాళ్ల, నడుం నొప్పులు ఉన్నవారికి ప్రత్యేక వైద్యాన్ని వైద్యులు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ప్రమోద్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## రజక సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

వీపనగండ్ల, అక్టోబర్ 8: ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో రూ. 10 లక్షల నిధులు మంజూరు కావడంతో మండలంలోని కల్వరాల గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఎండీ సర్దార్, తూంకుంట సింగిల్ విండో వైస్ చైర్మన్ సరితా రవీందర్‌రెడ్డి, ఏఈ విద్యాసాగర్, రజక సంఘం గ్రామాధ్యక్షుడు ఎల్లయ్య బీఆర్ఎస్ నాయకులు దయాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కుమార్, రవీందర్, శ్రీనివాసులు, రాజు తదితరులు పాల్గొన్నారు.


కల్వరాలలో రజక సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

# పేదోడి యాపిల్.. సీతాఫలం

- పోషకాలు ఎక్కువగా ఉండడంతో అధిక డిమాండ్
- మార్కెట్‌లో ధర ఎంతైనా కొనుగోలు


విక్రయానికి సిద్ధంగా ఉన్న సీతాఫలాలు

ఖిల్లాఘణపురం,అక్టోబర్ 8 : పేదోడి యాపిల్ సీతాఫలం మార్కెట్‌లోకి వచ్చింది. ఉమ్మడి పాలమూరు జిల్లా అంటేనే రాష్ట్ర స్థాయిలో సీతాఫలాలు, మామిడి పండ్లకు పెట్టింది పేరు. మానవుడి ఆరోగ్యాన్ని ప్రకృతిపరంగా అందించే ఫలాలు సీజన్‌కు అనుగుణంగా అందుబాటులో ఉంటాయి. వేసవిలో మామిడి, సంక్రాంతికి రేగిపండ్లు, దసరా, దీపావళి సీజన్ వచ్చిందంటే సీతాఫలాలు అందుబాటులో ఉంటాయి. అత్యధికంగా పోషకాలు ఉండడంతోపాటు, సామాన్యుడికి కూడా అం దుబాటులో ధర ఉండడంతో పేదోడి ఆపిల్‌గా పేరొందింది. ఫలం చిన్నదైనా అనేక పోషక గుణాలు ఉండడంతో చిన్నారులు, పెద్దలు, వృద్ధులు ఎక్కువగా తింటున్నారు. ఈ ఏడాది సీజన్‌లో సకాలంలో వర్షాలు కురవడంతో మెరుగ్గా ఫలాలు కాశాయి. ఎక్కువగా గుట్టలు, దట్టమైన పొదల్లో సీతాఫలాలు లభిస్తాయి. సీజన్‌కు అనుగుణంగా వచ్చే పండ్లను కొందరు విక్రయిస్తూ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలోని వివిధ మండలంలో తెలుగు, ముదిరాజ్ కులానికి చెందినవారు వేకువజామునే పొలంగట్లు, అటవీ ప్రాంతానికి వెళ్లి సీతాఫలాలను సేకరించుకొని తమ ప్రాంతాలకు చేరుకుంటున్నారు. అనంతరం గంపల్లో కాయలను పెట్టి ప్రధాన కూడళ్లు, రహదారులవెంట అమ్ముతున్నారు. 45రోజులపాటు ఈ వ్యాపారాన్ని సాగించే అవకాశం ఉంది. ఓల్‌సేల్‌గా, చిల్లరగా సీతాఫలాలను విక్రయిస్తున్నారు. గంప సైజ్‌ను బట్టి రూ.వెయ్యి నుంచి రూ.300వరకు కాయలను అమ్ముతున్నారు. అదేవిధంగా చిన్నపాటి బుట్లు, విడివిడిగా పండ్లను అమ్ము తూ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఈసీజన్‌లో రూ.10 వేల నుంచి రూ.20వేలవరకు ఆదాయాన్ని పొందుతు న్నారు. గతంలో నేరుగా పొలాలకు వెళ్లి తీసుకొచ్చి పండ్లను తినేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో మార్కెట్‌లో లభించే సీతాఫలాలను కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో పండును రూ.5 వరకు వెచ్చించి కొనుగోలు చేసి ఆరగిస్తున్నారు.

### సీతాఫలాలతో లభించే పోషకాలు

సీతాఫలాలను తినడంవల్ల మిటమిన్-సీ,ఏ, బీ కాంప్లెక్స్ తదితర పోషకాలు లభిస్తాయి. మిటమిన్-సీవల్ల రోగనిరోధక శక్తి పెరగడంతోపాటు, కండరాల పటిష్టతకు దోహదం చేస్తోంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసి రక్తప్రసరణను మెరుగుపరుస్తోంది. క్యాన్సర్, బ్రెస్ట్‌క్యాన్సర్, ట్యూమర్ తదితర వ్యాధులను నయం చేయడంతోపాటు, లివన్‌ను శుద్ధిచేసి రక్షిస్తోంది. అదేవిధంగా బీ కాంప్లెక్స్ మిటమిన్ వల్ల జీఏబీఏ న్యూరో కెమికల్స్ లేవల్, బ్రెయిన్‌లో ఎలాంటి ఒత్తిడి, సంఘర్షణ, ఆగ్రహానికి, ఆత్మన్యూతకు లోనుకాకుండా కాపాడుతోంది. 100 గ్రాముల సీతాఫలాన్ని తినడంవల్ల 0.6 మిటమిన్-బీ లభిస్తోంది. ప్రతిరోజు తింటే 20క్యాలరీల శక్తి ఒక పండు ద్వారా లభిస్తోంది. అదేవిధంగా శరీరంలో ఇనుము శాతం, దంతాల పటిష్టత, రక్తహీనత తగ్గిస్తోంది. శరీరంలో నీటి శాతం సమతుల్యంగా ఉండేలా చేస్తోంది. డయాబెటిస్ నివారణకు సీతాఫలాలు ఎంతో ఉపయోగపడుతాయి.

### జీవనోపాధి లభిస్తుంది



సీతాఫలాల విక్రయాలతో జీవనోపాధి లభిస్తుంది. గతంలో అటవీశాతం అధికంగా ఉండడంవల్ల సీతాఫలాలు సులభంగా దొరికేవి. ప్రస్తుతం అటవీశాతం తగ్గిపోవడంవల్ల గుట్టలకు వెళ్లి కాయలను తీసుకురావాల్సి వస్తుంది. గుట్టల నుంచి తీసుకొచ్చిన కాయలతోపాటు, మాగిన పండ్లను విక్రయిస్తూ జీవనోపాధి పొందు తున్నాం. సీజన్‌లో వచ్చే సీతాఫలాలను విక్రయించడం వల్ల రూ.10వేలవరకు ఆదాయం వస్తుంది.

-కృష్ణావేణి, పర్వతాపూర్

# శ్రీశైలం నిర్వాసితులకు ఊరట

- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు

చిన్నంబావి, అక్టోబర్ 8 : శ్రీశైలం ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయి నిర్వా సితులుగా మిగిలిన ప్రతి కుటుంబానికి ఉద్యోగ కల్పన కోసం అహర్నిషలు కృషి చేసి జీవో 98ని క్రమబద్ధీకరిస్తున్నట్లు ప్రకటించడంపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ఎంపీపీ సోమేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మండల నాయకులతో కలిసి మాట్లాడారు. మూడు దశాబ్దాల కాలంగా శ్రీశైలం నిర్వాసితుల చిరకాల కోరిక అయిన ఉద్యోగాల కోసం సీఎం కేసీఆర్ 98జీవో క్రమబద్ధీకరిస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న కోరిక నెరవేర్చినందుకు కొల్లాపూర్ ప్రజల రుణం తీర్చినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దశలవారీగా నిర్వాసితులకు ఉద్యోగ కల్పన చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం నిర్వాసితులకు న్యాయం చేసేందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకుందామని మండల ప్రజలకు వారు సూచించారు. సమావేశంలో సర్పంచులు గోవిందు శ్రీధర్‌రెడ్డి, రామస్వామి, మండల నాయకులు చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శివారెడ్డి, ఆనంద్‌యాదవ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సోమేశ్వరమ్మ, మండల నాయకులు

## 32 వవార్డులో బతుకమ్మ చీరల పంపిణీ

వనపర్తి,అక్టోబర్ 8: పట్టణంలో 32వ వార్డు కేడీఆర్‌నగర్‌లో తెలంగాణ ప్రభుత్వం దసరా, బతుకమ్మ పండుగ కానుకగా అందించే చీరలను మహిళలకు కౌన్సిలర్ నాగన్న యాదవ్ ఆదివారం పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్ర భుత్వం బతుకమ్మ చీరలను ఈఏడాది మరింత నాణ్యవంతంగా, అనేక రకాల డిజైన్లతో అందిస్తుందని, మహిళలు రేషన్, ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో వచ్చి బతుకమ్మ చీరలను అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌పీలు కళావతి, మంజుల, వార్డు మహిళలు పాల్గొన్నారు.


32వ వార్డులో మహిళలకు బతుకమ్మ చీరలను అంద జేస్తున్న కౌన్సిలర్ నాగన్నయాదవ్

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

పాన్‌గల్, అక్టోబర్ 8 : మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన 30మంది కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు 65మందికి ఇండ్ల స్థలాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ బాలస్వామి, నాయకులు అభిలాష్‌రావు, బాలస్వామి, ధనుంజయ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకట్రాములు, ఖాదర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 8 : మండలంలోని మల్కిమియాన్‌పల్లి గ్రామ పరిధిలోని సూర్యతండాకు చెందిన టోగ్యా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ కృష్ణానాయక్ ఆదివారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా సర్పంచ్ శాంతాసాయులు రూ.3వేలు, బీఆర్ఎస్ నాయకుడు , డీలర్ సత్తిరెడ్డి రూ.4వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.